సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 14, మార్చి 2025 పేజీలు - 8

# గ్రూప్2లో ర్యాంకు సాధించిన సాయి కృష్ణారెడ్డిని అభినందించిన కలెక్టర్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్-2 ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 11వ ర్యాంకు సాధించిన గుర్రం సాయి కృష్ణారెడ్డిని గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంతరావు అభినందించి సన్మానించారు. సన్మానించిన వారిలో కలెక్టర్‌తో పాటు అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ఏవో జగన్ తదితరులు ఉన్నారు.

**ఎంఈఓ చేత సన్మానం :** గ్రూప్-2లో 11వ ర్యాంకు సాధించిన గుర్రం సాయికృష్ణారెడ్డిని అతని తల్లిదండ్రులు మిగతా 6లో

# ఆలయంలో నిత్యారాధనలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్రయుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవ మూర్తులకు అభిషేకించి అర్చించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హోమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాతగుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి.

# ఘనంగా ధ్వజారోహణం



భూదాన్‌పోచంపల్లి, మేజర్ న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారము దేవాలయ చైర్మన్ అంకం వినోద్ కుమార్ మరియు ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ధ్వజారోహణము, గరుడ ముద్ద కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షులు సీత శ్రీరాములు, ఉపాధ్యక్షులు అంకం మురళి, దేవాలయ ధర్మకర్తలు మోటే మహేష్, చేరాల సుధీర్ కుమార్, వేశాల మురళి, కూరపాటి బాబు, సకినాల నాగయ్య, గుణిగంటి సుభాష్ గౌడ్, పెద్దల ముత్యాలు, సైదుగాని రాములు, బత్తుల బాలాజీ, పోనమోని కావ్య, వంగూరి బాలకృష్ణ, పాపని ముత్యాలు, కుసుమ వెంకటేశం, గోశిక శివకుమార్, జినుకల కుమార్, శ్రీను, చెరుకు శ్రీకాంత్ గౌడ్, బోడ సత్యనారాయణ, చేరాల శ్రీకాంత్, కోట మహేందర్ రెడ్డి, చేరాల మహేందర్, శెట్టి మణికుమార్, దేవాలయ అర్చకులు గిరిదిరాచార్యులు భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంట వ్యర్థాలను వృధాగా పారేయొద్దు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ జిల్లా బ్యూరో**

పంట వ్యర్థాలను వృధాగా పారేయకుండా దానితో జీవబొగ్గు (బయోచర్)ను ఉత్పత్తి చేసి తిరిగి పొలంలో వేసినట్లైతే కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, చెరువు అన్నారంలో పంట వ్యర్థాలతో తయారు చేస్తున్న బయోచార్ సంస్థ "తపోవనం బయోచార్" ఫాక్టరీని సందర్శించారు. బయోచార్ అనేది పంట వ్యర్థాలైన సహజ వనరుల ద్వారా వచ్చేది. దీని ద్వారా నాణ్యమైన పంటలు పండించడంలో, మట్టి నాణ్యత పెంచడంలో ఎంతగానో ఉపయోగకరమైన ఒక పదార్థం. దీనిని జీవబొగ్గు అని కూడా అంటారు. ఆక్సిజన్ లేకుండా పత్తి కట్టెను, వరి గడ్డిని, అలాగే ఇతర పంట వ్యర్థాలను వేడి చేసి కట్టెలో సేంద్రియ కర్బనం నిలువ చేయడం ద్వారా బయోచార్ అనేది తయారవుతుంది. నల్గొండ ప్రాంతంలోని పొలాలలో ప్రస్తుతం కర్బనం 0.3 శాతం కంటే ఎక్కువగా లేదు. దీనిని ఒక శాథానికి పెంచడం వల్ల వ్యవసాయంలో నాణ్యమైన, అధిక దిగుబడులు సాధ్యమవుతాయి. చాలామంది రైతులు ప్రత్యేకించి పత్తి రైతులు పంట కోసిన అనంతరం మిగిలిపోయిన పత్తి కట్టెలను అక్కడికక్కడే కాల్చి వేస్తున్నారు. దీనివల్ల వాయు కాలుష్యంతో పాటు, విలువైన సహజ వనరు వృధా అవుతుంది. ఇలా వృధా కాకుండా బయోచర్ సంస్థ వాటిని సేకరించి ప్రాసెసింగ్ ద్వారా బయోచార్ (జీవ బొగ్గు)గా మార్చి తిరిగి రైతులకు ఇవ్వడం జరుగుతుంది. దీనిని మట్టిలో వేస్తే మట్టిలోని లోపాలను పూరించేందుకు ఇది ఎంతగానో సహాయపడుతుంది. అంతేకాక నీటి నిల్వలను మెరుగుపరచడం, సాగునీటి వినియోగం తగ్గించడం, మొక్కల వేరు వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచి రోగాలను సైతం తగ్గిస్తుంది. అలాగే రసాయన ఎరువుల అవసరాన్ని కూడా తగ్గించి రైతులకు ఖర్చులను తగ్గిస్తుంది. ఒకవేళ పత్తికట్టెను కాల్చినట్లైతే వాయు కాలుష్యం పెరగడమే కాకుండా, దీనివల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఒక ఔత్సాహిక పారిశ్రామిక వేత్త కట్టంగూర్ మండలం చెరువు అన్నారం శివారులో తపోవనం బయోచార్ పేరున ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా రైతుల నుంచి పంట వ్యర్థాలను సేకరించి బయో చార్‌గా మార్చి తిరిగి వారి పంట పొలాల్లో వేసుకునేందుకు ఉచితంగా ఈ సంస్థ అందజేస్తున్నది. పర్యావరణాన్ని కాపాడుతున్నందుకుగాను కాలుష్య నివారణకు తోడ్పాటు చేస్తున్నందుకు ఈ సంస్థకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మిగతా 6లో

# వయోవృద్ధులు, దివ్యాంగులకై ప్రత్యేక ప్రజావాణి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో**

వయోవృద్ధులు, దివ్యాంగుల కై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లాలోని, వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో పెద్ద మొత్తంలో వయో వృద్ధులు, దివ్యాంగులు ప్రజా వాణి కి రావడం, వారి సమస్యల పరిష్కారం కోసం క్యూ లైన్లలో నిలబడలేక పోవడం వంటి వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వయోవృద్ధులు, దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఈ మేరకు వయోవృద్ధులు, దివ్యాంగుల శాఖ అధికారులను ప్రత్యేక ప్రజావాణి నిర్వహణ కై ఇదివరకే ఆదేశించడమే కాకుండా, ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ, గ్రామీణ అభివృద్ధి, ఇతర శాఖ అధికారులు సైతం హాజరై అక్కడికక్కడే వారి సమస్యలను పరిష్కరించాలని ప్రజావానికి పిలిపించడం జరిగింది. గురువారం నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో సుమారు (49) మంది వయోవృద్ధులు, దివ్యాంగులు వచ్చేసి వారి ఫిర్యాదుల పరిష్కారానికి దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఒక్కొక్క ఫిర్యాదును పిర్యాదుదారు ఎదురుగానే క్షుణ్ణంగా పరిశీలించి ఆ పిర్యాదు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగింది. సంబంధిత శాఖల అధికారులను తన వద్దకు పిలిపించుకొని అక్కడే ఫిర్యాదును పరిష్కరించాలని కోరడం జరిగింది. పై స్థాయిలో పరిష్కారం అయ్యే దరఖాస్తులపై దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయడం జరిగింది. మరికొన్ని పరిష్కారం కానీ వాటిని పరిష్కారం కావని, కోర్టు లేదా ఇతర వేదికల ద్వారా పరిష్కారం చేసుకోవాలని ఆమె సూచించారు. కాగా మొదటిసారి నిర్వహించిన వయోవృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులలో దివ్యాంగులకు పెన్షన్ మంజూరు, ఉద్యోగ, ఉపాధి కల్పన, సదరం సర్టిఫికెట్ల దరఖాస్తులు సమర్పించగా, వయోవృద్ధులు పోషణ కోసం దరఖాస్తులను సమర్పించారు. తమ పిల్లలు తమను చూడటం లేదని, తమ బాగోగులను చూసే విధంగా చర్యలు మిగతా 6లో

# మొల్లమాంభ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని సాగర్ రోడ్డులో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కుమ్మర మొల్లమాంభ విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా రచయిత్రి మొల్లమాంబ అని ఆమె రచించిన మొల్ల రామాయం ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. మొల్ల తన జీవితాంతం రచించిన కవితలు తెలుగు మాట్లాడే చోట దేశవ్యాప్తంగా పాడబడతాయి అన్నారు. ఆమె కీర్తిని తరతరాలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

### నార్కట్‌పల్లి నుండి మునుగోడు మీదుగా

## చండూర్ వరకు ఆర్టీసీ బస్సు

**- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామాల ప్రజలు**

**- ఎమ్మెల్యే చొరవతో ఆర్టీసీ బస్ పునరుద్ధరణ**





మునుగోడు, మేజర్‌న్యూస్ : నార్కట్‌పల్లి నుండి రత్తి పల్లి, సింగారం మీదుగా మునుగోడు, చండూర్ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని నాలుగు రోజుల క్రితం సింగారం, రత్తిపల్లి గ్రామాల ప్రజలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఫోన్‌లో ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో స్పందించిన ఆర్టీసీ అధికారులు గురువారం నార్కట్‌పల్లి నుండి రత్తిపల్లి, సింగారం గ్రామాల మీదుగా మునుగోడు, చండూర్ వరకు వెళ్లి, మళ్లీ చండూర్ నుండి వయా మునుగోడు మీదుగా నార్కట్పల్లికి బస్సును ఎమ్మెల్యే చొరవతో బస్‌ను పునరుద్ధరించి ప్రారంభించారు. దీంతో రత్తిపల్లి, సింగారం గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ చౌరస్తాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని బస్సుకు స్వాగతం పలికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ మరియు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి, రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్,కుంభం భూపాల్ రెడ్డి, దేశెట్టి భద్రయ్య, జంగం రాములు, ఉప్పునూతల వెంకన్న, సోమగోని రమేష్,పగిల్ల శ్రీనివాస్,గజ్జల నరేందర్, నగేష్, జంగం చంద్రశేఖర్, కట్టుముళ్ళ శేఖర్ రెడ్డి, కోడి అర్జున్, ఉప్పునూతల లింగస్వామి, కారింగు వెంకన్న పెంటయ్య, ఉప్పునూతల వెంకన్న,మునగాల రమేష్, రసమల్ల వెంకన్న, మాధాగోని శివ, బొల్గురి మల్లయ్య, బైకాని శంకర్, బొమ్మగోని వెంకటయ్య, పెంటయ్య, బొల్గురు మహేందర్ గుంటుక సత్తమ్మ, చంద్రమ్మ, పాలకూరి వినోద, చందన తదితరులు పాల్గొన్నారు.

### మిరియాల బక్కమ్మకు నివాళులర్పించిన

## కురుమ యువ చైతన్య సమితి నాయకులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ మిరియాల బీరప్ప తల్లి బక్కమ్మ ఇటీవల మృతి చెందారు. విష యం తెలుసుకున్న కురుమ యువ చైతన్య సమితి నాయకులు గురువారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిరియాల బీరప్ప కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కేవైసీఏస్ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్, మునుగోడు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం, కేవైసీఏస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రావుల ఐలయ్య, కేవైసీఏస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి, బండారు శంకర్, కేవైసీఏస్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు మందుల పాండు, కేవైసీఏస్ మునుగోడు మండలం అధ్యక్షులు బండారు శ్రీనివాస్, వల్లూరి లింగయ్య, దెందే బిక్షం, మందుల సాయిలు, మైల వెంకటేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## నీటి వసతి ఆధారంగానే వరి పంటను వేసుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి సరస్వతి పద్మజ**



మునుగోడు, మేజర్‌న్యూస్ : నీటి వసతి ఆధారంగానే వరి పంటను వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సరస్వతి పద్మజ రైతులకు సూచించారు. గురువారం మండలంలోని పులిపలుపుల క్లస్టర్ పరిధిలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన వరి పంటకు నీటి యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. అనం తరం నీటి ఎద్దడితో ఎండిపోయిన వరి పంట పొలాలను క్షేత్ర స్థాయి సందర్శన చేసి రైతులకు మనోధైర్యాన్ని కల్పించారు. యాసంగి సీజన్‌లో రైతులు వరి పంట కు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలైన పప్పు ధాన్యాలు, మొక్కజొన్న ఇతర కూరగాయలు సాగు చేసుకోవాలని సూచించారు. రైతులు బిందు సేద్యంలో ఆయిల్ పాము తోటల పెంపకం కూడా చేసుకోవాలని సూచించారు. దీనికి ప్రభుత్వం సబ్సి డీ కూడా ఇస్తుందని పూర్తి వివరాలకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారిని సంప్రదించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీరణ అధికారి మాధగోని నర్సింహ్మ గౌడ్, రైతులు పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డకు ఆర్థిక సహాయం

**మానవత్వం చాటుకున్న వట్టికోటి శేఖర్**



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని గంగోరిగూడెం గ్రామానికి చెందిన లింగమ్మ కూతురు ఎల్లమ్మ ఏడాది వయసులోనే పోలియో బారిన పడి కాళ్ళు, చేతులు చచ్చుబడి మంచానికి పరిమితమైనది. 34 ఏళ్లుగా తన తల్లి సేవ చేస్తూ కంటికి రెప్పలా చూసుకుంటూ వచ్చింది. ఐదేళ్ల కిందట వరకు ఎల్లమ్మకు పింఛన్ వచ్చినప్పటికి చచ్చుబడిన చేతులతో వేలిముద్రలు పడక వచ్చే పింఛన్ రద్దు అయ్యింది. మూడేళ్ళ కిందట భర్తను కోల్పోయిన తల్లి లింగమ్మ కు నేటికీ వితంతు పింఛన్ దిక్కు లేదు. ప్రస్తుతం ఆ తల్లి రొమ్ము క్యాన్సర్‌తో బాధ పడుతుంది. ఈ విషయం తెలుసుకున్న.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తిగా తీసుకొని గురువారం వారి నివాసానికి చేసుకొని మానవత్వంతో రూ. 10,000/- ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పిస్తూ, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి పింఛన్‌కు అర్హులని, అన్ని అర్హతలు ఉన్న ఆ తల్లి, కూతురుకి పింఛన్ మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భీమనపెల్లి సైదులు, పిఏసిఎస్ డైరెక్టర్ వట్టికోటి వెంకటేష, గంగోరిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గోపగోని పాపయ్య, గోపగోన్ మహేష, ఈర్ల అశోక, గోపగోని శేఖర, ఈర్ల రామకృష్, జిట్టగోని యాదయ్య,జాల జగన్, గుత్తి శివ పాల్గొన్నారు.

## అనుచిత పోస్టులు చేసిన వారి పై చర్యలు తీసుకోవాలి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల వాట్సాప్ గ్రూప్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి,లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర జాతీయ నాయకుల పై అనుచిత పోస్టులు మరియు మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్ట్‌లు చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని గురువారం పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్సై భాస్కర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీత సుధాకర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గ్యార సందీప్, పట్టణ ప్రధాన కార్యదర్శి జయసూర్య, జిల్లా కార్యదర్శి చేరాల సుదీర్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రుద్ర చందు, జినుకల కుమార్, ఎన్‌యస్.యు.ఐ టౌన్ అధ్యక్షులు కుక్క అరుణ్, మండల ప్రధాన కార్యదర్శి పెంట నవీన్, గంగాదేవి మహేష్, యువజన కాంగ్రెస్ నాయకులు చేరాల మహేందర్, గొలి నందు, కుక్క వంశి, కస్తూరి భాస్కర్, గుత్తి బాలా శంకర్,మధు పాల్గొన్నారు.

## నెల్లికంటి సత్యంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ కార్యవర్గ సభ్యులు

భువనగిరి, మేజర్‌న్యూస్ : శాసనమండలి ఎన్నికలో సిపిఐ పార్టీ నుండి ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంకి శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు. గురువారం హైదరాబాద్‌లో సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మునుగోడు మాజీ శాసనసభ్యులు పల్లా వెంకట్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శులు యానాలా దామోదర్ రెడ్డి, బోలగాని సత్యనారాయణ మాట్లాడుతూ 2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో ఎన్నికల పొత్తుల్లో భాగంగా సిపిఐ పార్టీకి 2 ఎమ్మెల్సీ సీట్లు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ తమ హామీని నిలబెట్టుకోవడంతో వారు హర్షం వ్యక్తం చేసి కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ పార్టీలు సమన్వయంతో కలిసి పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఊజ్జిని రత్నాకర్ రావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, చేడే చంద్రయ్య, బచ్చనగోని గాలయ్య, ఉప్పల ముత్యాలు, బోడ సుదర్శన్, కుసుమని హరిచంద్ర, ఎండీ ఇమ్రాన్, చౌటుప్పల్ నారాయణ పురం మండల కార్యదర్శిలో పల్లె శేఖర్ రెడ్డి, దుబ్బాక భాస్కర్, నాయకులు కలకొండ సంజీవ, చిలువేరు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని చిన్నరావులపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేసి బదిలీపై వెళ్ళిన అల్వా భాస్కర్ రెడ్డి, ఉపాధ్యా యురాలు కందూరి సరితలను బురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ గోజు వెంకటచారి ఆధ్వర్యంలో శాలువలు కప్పి,జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బక్కన బాలమణిదేవదాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భాస్కర్ రెడ్డి 9 సంవత్సరాలు,సరిత14 సంవత్స రాలు పాఠశాల అభివృద్ధి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఎపిపీసీ చైర్మన్ సోమారం అండాలు, పాఠశాల ఉపాధ్యాయులు అరుణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలో ముందుగానే హెూలీ సంబరాలు

## - అంగన్వాడి టీచర్ భాగ్య



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో హెూలీ సంబరాలను ఒకరోజు ముందుగానే అంగన్వాడీ టీచర్ కే.భాగ్య ఆధ్వర్యంలో చిన్నారులతో, తల్లిదండ్రులతో కలిసి హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ భాగ్య మాట్లాడుతూ హెూలీ యొక్క ప్రత్యేకతను చిన్నారులకు వివరించినారు. చిన్నారుల మధ్య తల్లిదండ్రుల మధ్య సంబరాలను జరుపుకోవడం ఆనందంగా ఉండాలని అన్నారు. రసాయనాలతో తయారైన హెూలీ సంబరాలకు అందరూ దూరంగా ఉండాలని, ప్రకృతి ప్రసాదించిన రంగులతోనే ఆటలాడుకోవాలని కోరారు. తమ చిన్నారులకు ఆటపాటలతో పాటు, వివిధ పండుగల సందర్భంగా వచ్చేవాడి గురించి వివరించడం జరుగుతుందని తెలిపారు.

# మాదిగలకు న్యాయం చేయడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత

## - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని త్వరగా తీసుకురావాలి డిమాండ్ చేస్తూ గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంలోని జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద 3వ రోజు నిరసన దీక్షలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ మాట్లాడుతూ "జెడ్పీటీసీ స్థాయి నుండి ముఖ్యమంత్రి వరకు తన ఎదుగుదలకు కారణం మాదిగలే అని అనేక సభల్లో మాట్లాడిన రేవంత్ రెడ్డి నేడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేయడాన్ని తన నైతిక బాధ్యతగా గుర్తించాలని డిమాండ్ చేశారు.మాదిగల వల్ల రేవంత్ రెడ్డికి లాభం జరిగిందే తప్ప రేవంత్ రెడ్డి వల్ల మాదిగలకు ఒరిగింది ఏం లేదని అన్నారు. అయితే ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ లేకుండానే 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేసిందని అన్నారు. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురాకముందే గ్రూపు -1 గ్రూప్ -2 గ్రూప్ -3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మొదలగు పరీక్షల ఫలితాలు విడుదల చేసి మరొకసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసిందని అన్నారు. మాదిగలకు మాటలు చెప్పి మాలలకు ఉద్యోగాలు దోచిపెడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మాదిగలు దీక్షలు చేస్తుంటే, ఆ దీక్షలను అడ్డుకొని ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్నారని అన్నారు. ప్రజా పాలన అంటే అక్రమ అరెస్టులు, నియంతృత్వ విధానాలు అమలు చేయడమేనా అని ప్రశ్నించారు..? ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించి అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ జరగాల్సిందే అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ దీక్షకు బీజేపీ పార్టీ జిల్లా కార్యదర్శి ఆకవరం వైజయంతి, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా ఇంచార్జ్ బాణోత్ భాస్కర్ నాయక్ సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కోళ్ల జహంగీర్ మాదిగ, కనుకుంట్ల రమేష్ కోటి మాదిగ వంకరి శ్రీకాంత్ మాదిగ నాగరాజు మాదిగ, గందమల్ల నాగరాజు మాదిగ, పల్లెర్ల నరేష్ మాదిగ, నర్సింహ సుజాత పాల్గొన్నారు.

# నూతన సీఐగా దూది రాజు బాధ్యతల స్వీకరణ



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : నాంపల్లి నూతన సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా దూది రాజు గురువారం మర్రిగూడలోని సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన అనంతుల నవీన్ కుమార్ హైదరాబాద్ మల్టీ జోన్ టూకు బదిలీ అవ్వడంతో నల్గొండ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పని చేస్తున్న రాజు బదిలీపై ఇక్కడికి వచ్చారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నాంపల్లి సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడపొద్దని ప్రజలకు సూచించారు. సీఐ బాధ్యతలు స్వీకరించడంతో స్థానిక ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి సిఐ రాజుకు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు శాలు వాతో ఆయనను సన్మానించారు.

# సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలి

## గుర్రంపోడ్ ఎస్ఐ మధు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ ఎస్ఐ మధు ప్రజలందరికీ హెూళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హెూళి పండుగ జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనాల పై వేగంగా వెళ్ళవద్దని, సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని ఆయన తెలిపారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలని, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసి మెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దని కోరారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని, ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లొద్దని సూచిం చారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురి చేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

# దేవాలయ ఆలయ భూముల సర్వేకు అంతా సిద్ధం

## సంబంధిత రైతులకు నోటీసులు జారీ

## ఈ నెల 21 నుండి సర్వే ప్రారంభం



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం కొప్పోలు గ్రామంలోని దేవాలయ భూములకు సర్వే నిర్వహించి గత నాలుగైదేళ్ళుగా గ్రామస్తులు, యువత చేస్తున్న కృషి, దానికి తోడు ఇటీవల ఆలయ చైర్మన్ ఐతగొని పరమేష్ గౌడ్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక ఎమ్మెల్యే జైవీర్ రెడ్డిని కలిసి ఆలయ భూముల అన్యాక్రాంతం గురించి వివరించడంతో అధికారుల్లో చలనం మొదలైంది. ప్రభుత్వం సర్వేకు సిద్ధం అయ్యింది. వివరాల్లోకి వెళితే దేవాలయ భూమికి హద్దు రాళ్ళు పాతుటకు ప్రభుత్వం సిద్ధం అయ్యింది. ఆయా సర్వే నెంబర్లలో భూములు కలిగి ఉన్న 41మంది రైతులకు అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 21నుండి ఆలయ భూములకు సర్వే నిర్వహిస్తామని సంబధిత రైతులు అందుబాటులో ఉండాలని నోటీసులో పేర్కొన్నారు. అధికారులు చేపట్టబోయే సర్వేకు గ్రామ పెద్దలు సహకరించాలని, యువత అందుబాటులో ఉండాలని దేవాలయ చైర్మన్ పరమేశ్ గౌడ్ కోరారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక సమస్యలు పరిష్కరించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు




మోతే, మేజర్‌న్యూస్ : డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నెలకొన్న మౌలిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పార్టీ మోతే మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేసిందన్నారు. కాని డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో సీసీ రోడ్లు, మురికి కాలువలు,విద్యుత్, వీధి దీపాలు వంటి కనీస సౌకర్యాలు నేటికీ కల్పించలేదన్నారు. దీని మూలంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు సౌకర్యం లేకపోవడంతో వీధి దీపాలు లేక డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న పేదలు పాము, తేలుకాట్లకు గురవుతున్నారన్నారు. సీసీ రోడ్లు లేకపోవడం మూలంగా వర్షాకాలం నీళ్లు ఇళ్లలోకి వస్తున్నాయన్నారు. బజార్లలో నీళ్లు అగటం మూలంగా ప్రజలు అంటూ వ్యాధులు, విషజ్వరాల బారిన పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నెలకొన్న మౌలిక సమస్యలు పరిష్కరించాలని లేనియెడల తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు చర్లపల్లి మల్లయ్య, దోస పాటి శ్రీనివాస్, జంపాల స్వరాజ్యం, నాయకులు గురజాల వెంకన్న, సుక్కంటి రామిరెడ్డి, ఎడమ పద్మ, గురజాల జానమ్మ, అమృతం పాల్గొన్నారు.

# ఈనెల 21న బొడ్రాయి 7వ వార్షికోత్సవం



కోదాడ, మేజర్‌న్యూస్ : ఈనెల 21న కోదాడ నాబి శిలా బొడ్డు రాయి (శీతల మాతఅమ్మవారి) ఏడవ వార్షికోత్సవన్ని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తిధి ప్రకారంగా 21వ తారీఖున ఉదయం 4 గంటలకు బ్రహ్మ ముహూర్తాన అత్యంత వైభవంగా జరుపుటకు కమిటీ సభ్యులు నిర్ణయించినారు. ఈ సందర్భంగా పలువురు కమిటీ సభ్యులు మాట్లాడుతూ శీతల మాత అమ్మవారి కరుణాకటాక్షంతో కోదాడ పట్టణం అన్ని రంగాల్లో దినదినాభివృద్ధి చెందుతుందని,అమ్మవారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. ఈనెల 21న అత్యంత వైభవంగా జరిగే బొడ్రాయి 7వ వార్షికోత్సవంలో పట్టణ మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి జలాభిషేకంలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాభి శిలా బొడ్రాయి పునప్రతిష్ట కమిటీ, రైతు కమిటీ సభ్యులు పైడిమర్రి వెంకటనారాయణ, సట్టు నాగేశ్వరరావు, గంధం రంగయ్య, వేముల రాముడు, గంధం పాండు, చింతల లింగయ్య, సుంకరి నాగయ్య, తోట శీను, కోట వెంకటేశ్వరరావు, పందిరి సత్యనారాయణ, సన్నీరు వెంకయ్య, యాదగిరి, బండ్ల దాసు, కృష్ణమూర్తి, చలిగంటి రాజారావు, శ్రీను, వెంకటనారాయణ, కొండయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# హోలీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

చింతపల్లి, మేజర్‌న్యూస్ : పచ్చటి పొలాలకు, అందమైన జీవనానికి ప్రతీక అయిన హెూళీ పండుగను పురస్కరించుకుని దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక హెూళీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ రంగుల పండుగ మన జీవితాల్లో ఆనందాన్ని, ఐక్యతను, ప్రేమను నింపాలని కోరు కుంటున్నాను. సత్సంగతి, శుభాభివృద్ధి, సంతోషంతో మీరు... మీ లక్ష్యాలతో మరొ క మెట్టు ఉన్నతంగా ఎదగాలని ఆశిస్తున్నాను. సంక్షేమం, అభివృద్ధి ప్రజాసేవకు నిత్యం అంకితమై ఉన్న నాకు, మీ అందరి మద్దతు, ఆశీస్సులు ఎప్పు డూ అందించాలని కోరుకుంటూ, మీకు, మీ కుటుంబ సభ్యులకు మరోసా రి హెూళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయ కులు, చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# జగదీష్ రెడ్డి సస్పెన్షన్ పై నిరసన

మోత్కూర్, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ సమావేశంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడానికి నిరసిస్తూ గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ మండల, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్,పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు కొణతం యాకూబ్ రెడ్డి, తీపిరెడ్డి మేఘారెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు కొండ సోంమల్లు,పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్,మాజీ సర్పంచ్ లు బయ్యని పిచ్చయ్య, రాంపాక నాగయ్య, బత్తిని తిరుమలేశ్ మాజీ ఎంపీటీసీ పానుగుళ్ళ విష్ణుమూర్తి, డివిఎంసి మెంబర్ దాసరి తిరుమలేష్, పురుగుల మల్లయ్య, కూరెళ్ళ పరమేష్,మొరిగల శ్రీను, మొరి గాల వెంకన్న, చేతరాశి వెంకన్న, జిట్ట సాయి కుమార్, అన్నాందాసు విద్యాసాగర్, బందెల శ్రీను, జంగ శివ, చుక్క అశోక్, కనుకు రాజు, దండ్ల కళ్యాణ్, కల్వల శోభన్, బొడ్డుపల్లి సతీష్, దండ్ల కిష్టయ్య, కడియం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ చట్టం అమలు అయ్యేంతవరకు ఉద్యోగ నియామకాలు ఆపాలి

మునగాల మేజర్ న్యూస్:- మునగాల మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు, విగ్రహాల వద్ద ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్.పి. అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ,లంజపల్లి శ్రీనుమాదిగల ఆధ్వర్యంలో గురువారం నిరసన దీక్షలను నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయప్రధానకార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ, ఎం.ఎస్.పి.జిల్లాఅధికారప్రతినిధి ఏపూరి రాజు మాదిగ,లు దీక్షలనుప్రారంభించి మాట్లాడుతూ,ఎస్సీవర్గీకరణ చట్టాన్ని అమలు చెయ్యకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతున్న మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలను మోసం చేస్తున్నాడని, దీనికి సాక్ష్యం నిండు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు మీద నిలబడకపోవడమని తెలియచేయడం జరిగింది. ఆగస్టు 1 నాడు సుప్రీం కోర్టు వర్గీకరణ మీద ఇచ్చిన తీర్పును స్వాగతించి, గతంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు కూడా వర్గీకరణ అమలు చేసి మాదిగలకు న్యాయం చేస్తామని చెప్పింది వాస్తవం కదా అని ప్రశ్నించారు. ఒకవైపు మాదిగల మీద ప్రేమ ఉన్నది అంటూనే ఇంకో వైపు మాదిగలకు అన్యాయం చేస్తూ ఉద్యోగ నియామకాలు జరపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించడం జరిగింది. మాదిగలను, మాదిగ ఉపకులలను మోసం చేసిన రాజకీయ పార్టీలు చరిత్రలో నిలబడినట్లు లేదని హెచ్చరించడం జరిగింది. ఇగ రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో మాదిగలు తాడో పేడో తేల్చుకునే రోజు అతి దగ్గర్లో ఉందని హెచ్చరించడం జరిగింది. ఇప్పుడు మా నిరసన దీక్షలు టెంట్ కిందనే ఉన్నవని, భవిష్యత్తులో మాదిగల నిరసనకార్యక్రమాలు రోడ్ల మీదకు వచ్చేలా రేవంత్ రెడ్డి చేస్తున్నారని తెలియచేయడం జరిగింది.అనంతరం నిరవధిక నిరాహార దీక్షలనుఇరమింపజేసిన ఎమ్మార్పీఎస్ మండలనాయకులు మాజీ యూత్ కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు సోమపంగు గోపి, పాల్గొని నిరసనదీక్షను ఇరమింప చేశారు. ఈకార్యక్రమంలో ఎం.ఎస్.పి.జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ, మొలుగూరి వెంకటేశ్వర్లు, మిట్టగనుపుల రోశయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లపల్లి సైదులు, చిర్రా గణేష్,వీరబాబు, సూరి, కొండలు,తదితరులుపాల్గొన్నారు.

# గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలు

చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః స్థానిక గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో హోలీ పండుగను పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో ముందస్తు హోలీ సంబరాలను గురువారం ఘణంగా నిర్వహించారు. విద్యార్థులు పలు నృత్యాలతో అలంరించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ బండి వీరఅనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ హోలీ సంబరాలను ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి పండుగ ప్రకృతితో ముడిపడి ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ , డైర్టకర్ లక్ష్మీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కొప్పుల వేణా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బచ్చు అశోక్

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ఇందిరానగర్ గ్రామం చెందిన సూర్యాపేట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బచ్చు అశోక్ కుమార్ గురువారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన కొప్పుల వేణా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కిసాన్ సెల్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు మాతంగి బసవయ్య, నరేష్‌లు పాల్గొన్నారని తెలిపారు.

# సిపిఎం నేతల అక్రమ అరెస్టు, విడుదల

మోతే, మేజర్‌న్యూస్ : రైతాంగానికి మద్దతు ధరల చట్టం చేయాలని, స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని, ఎండి పోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం) ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నాకు వెళుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సిపిఎం మండల కమిటీ సభ్యులు చర్లపల్లి మల్లయ్య, దోసపాటి శ్రీనివాస్, జంపాల స్వరాజ్యంను పోలీసులు తెల్లవారుజామున అరెస్టు చేసి వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని అన్నారు. రైతాంగానికి మద్దతు ధరల చట్టం చేయాలని కోరుతూ చలో ఇందిరా పార్కు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ నాయకత్వాన్ని అరెస్టు చేయడానికి ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని అన్నారు.

# ముమ్మరంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులు

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో జాతీయ గ్రామీణఉపాధిహామీ పథకంకింద పారంపాండు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి, ఉపాధిహామీపనిలో జాబ్ కార్డు కలిగి, ఆధార్ కార్డు లింక్ చేసుకున్న ప్రతిఒక్కరికి ఉపాధిహామీలో పనిచేసేఅవకాశంఉందని, తమ పేర్లను నమోదుచేయించుకొని, పని చేయొచ్చని స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డారపు నాగేశ్వరరావు గురువారం తెలిపారు. ప్రతి కూలి సమయపాలన పాటించి తమకు కేటాయించిన పనులను కొలతల ప్రకారం చేయాలని వారు కూలీలకు సూచించారు, ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు మరియు మెట్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్నవితరణ కార్యక్రమం

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వల్లబి గ్రామానికి చెందిన కోయ శ్రీనివాసరావు, అరుణ దంపతుల కుమారుడు కోయ నందు ప్రసాద్ చౌదరి మొదటి వర్ధంతి సందర్భంగా గురువారం ఆశ్రమంలో ఉన్న అనాధలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న మా బాబు. చిన్న వయసులో అకాలమరణం చెంది సంవత్సర కాలం దాటినా. తను జ్ఞాపకార్థం. వివిధ రకాలుగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. అందులో భాగంగా. తన మిత్రులు. మరియు వివిధ పత్రికల సామాజిక మాధ్యమాల ద్వారా. ఈ ఆశ్రమం గురించి తెలుసుకొని. ఈ ఆశ్రమంలో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించామని. అలాగే. భవిష్యత్ లో. ఈ ఆశ్రమానికి. తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని. ఒక ప్రక్క మా బాబు లేని లోటు ఎవరూ తీర్చలేనిది అయిన. తన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ. ఇలా నిరాదరణకు గురి అయిన అనాథలకు వృద్ధులకు మానస వికలాంగులకు ఇలా ఈ కార్యక్రమం నిర్వహించడం. కొంత ఉపశమనం లభించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు సాతులూరి హనుమంతరావు, యలమంచిలి శ్రీనివాసరావు, గుజ్జర్లపూడి విజయ్ కుమార్ కోయ బాను ప్రసాద్ అయినాల ప్రభాకర్ రామారావు, ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.ఃఽ

# సంతోషకరమైన వాతావరణంలో హోలీ జరుపుకోవాలి

మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః సంతోషకరమైన వాతావరణంలో ప్రజలందరూ హోలీ పండుగ జరుపుకోవాలని డియస్పీ కె.రాజశేఖర్‌రాజు గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాంప్రదాయ పండు గలను ప్రజలు కలసిమెలసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకో వాలన్నారు. జాగ్రత్తలు పాటించాలన్నారు. యువత వాహనాలను వేగంగా నడపవ ద్దని కోరారు. హోలీ పండుగ సందర్భంగా ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేధింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

**పెన్‌పహాడ్ :** హోళీ పండుగ సందర్భంగా పెన్‌పహాడ్ ఎస్సై గోపికృష్ణ ప్రజలందరికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ ఉత్సవం జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలని, ద్విచక్రవాహనాలపై వేగంగా వెళ్ళవద్దని, సాంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరమని తెలిపారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలని, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దని కోరారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్ళి ప్రమాదాల బారిన పడవద్దని, ప్రార్ధనా మందిరాల వద్ద రంగులు చల్లోద్దని సూచించారు. పండుగవేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేధింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

# చిరువ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః చౌటుప్పల్ చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు బోదుల యాదగిరి, ఉపాధ్యక్షులు మహమ్మద్ చాంద్‌పాషా, కోశాధికారి ముత్యాల గణష్‌కుమార్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారుల సంఘం సభ్యులు గురువారం భువనగిరి కలెక్టర్ కార్యాలయం ఆవరణలో కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా చిరువ్యాపారులు హైవే రోడ్డుకు ఇరువైపుల పండ్లు,కూరగాయలు, బట్టలు, ప్లాస్టిక్ వస్తువులు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. తమ బాధలను కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లినట్లు తెలిపారు. కలెక్టర్ స్పందించి చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్,మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిలతో ఇట్టి విషయాన్ని తీసుకవె ళ్లడం జరిగింది. చిరువ్యాపారులకు తగిన న్యాయం చేస్తామని, ఎంట్రీ గేట్ మార్కెట్ నిర్మాణ దశలో ఉంది కాబట్టి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి అందులో వ్యాపారం చేసుకునే విధంగా వెసూలుబాటు కల్పిస్తామన్నారు. అప్పటి వరకు బస్టాండ్ ఆవరణలో, మున్సిపల్ కార్యాలయం పక్కన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పూర్తయ్యే వరకు వ్యాపారం చేసుకునే విధంగా ఎమ్మెల్యేతో మాట్లాడి స్థలం పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చిరువ్యాపారులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టాస్క్‌ఫోర్స్ సమావేశం

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : వేసవిలో వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం మండల కేంద్రంలో మండల స్థాయి అధికారుల టాస్క్‌ఫోర్స్ సమావేశం ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ వేసవిలో ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు ఉదయం 11 గంటలలోపు, సాయంత్రం 4 గంటల తరువాత బయటకు వెళ్లాలని సూచించారు. గర్భిణీలు,బాలింతలు, చిన్నపిల్లలు,60 సంవత్సరాలు పైబడిన వారు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వడదెబ్బ లక్షణాలు చెమట పట్టకపోవడం,శరీర ఉష్ణోగ్రత పెరగ డం, వణుకు పుట్టడం, మితంగా ఉండటం, ఫిట్స్ రావడం,పాక్షికంగా అపస్మారక స్థితిలోకి వెళ్లడం జరుగుతుందని వివరించారు.తరచుగా మంచినీళ్లు, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరినీళ్లు, పండ్ల రసాలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర సమ యంలో బయటకు వెళ్లితే టోపి,గొడుగు, తేలికపాటి కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు.ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పిహెచ్‌సి వైద్యసేవలు వినియోగించు కోవాలని తెలిపారు.కార్యక్రమంలో ఎంపిడివో సరోజ, తహసీల్దార్ కవిత, సిహెచ్‌వో నరసింహా,ఎంఎల్‌హెచ్‌పి అశోక్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్స్ పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

వేములపల్లి,మేజర్‌న్యూస్ః క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ అన్నారు.గురువారం మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో కాకతీయుల కాలం నుండి ప్రసిద్ధిగాంచిన శ్రీ రామలింగేశ్వర జాతరలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఆలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లతో కలసి కబడ్డీ, ఎడ్ల పందేముల పోటీలను ప్రారంభించారు. కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకుని అప్యాయంగా పలకరించారు. జాతర ఏర్పాట్లు బాగున్నాయన్నారు. శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో తహసీల్దార్‌లు పుష్పలత,సురేష్, సిఐ ప్రసాద్,ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఈవో మృత్యుంజయశాస్త్రి,ధర్మకర్తలు వాకిడి భిక్షం, పెరుమాండ్ల జోజి,ముత్యాల యుగంధర్,లోండ కలమ్మ, ఐఎన్‌టియూసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్యగౌడ్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి,అర్చకులు రెంటాల సతీష్‌శర్మ,మణిశర్మ పాల్గొన్నారు.

# సిపిఎం పాదయాత్ర జయప్రదం చేయండి

## మేక అశోక్ రెడ్డి, సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్న పేట మండల సమగ్రాభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కై మండల వ్యాప్తంగా మార్చి 23 నుండి 28 వరకు జరిగే సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా రామన్నపేట అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. పాత తాలూకాగా ఉంది వైభవోపేతంగా వెలసిల్లిన రామన్నపేట ఇప్పుడు సమస్యల వలయంలో ఉందన్నారు. రామన్నపేట నియోజకవర్గంను పునరుద్దరించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి శిదిలావస్థకు చేరి కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో సరైన వైద్యం అందడం లేదని వంద పడకలుగా మార్చి నూతన భవనం నిర్మించాలని ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్న ఆదని అంబుజా సిమెంట్ పరిశ్రమను రద్దు చేయాలని. మండలంలో చెరువుల, కుంటలు మూసి కాలుష్య నీటికి బదులుగా గోదావరి జలాలతో నింపాలని అన్నారు.అన్ని గ్రామాల లింక్ రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని ప్రధాన డిమాండ్లతో 24గ్రామాలు,6రోజుల పాటు, 132కి.మీ పాదయాత్ర చేయటం జరుగుతుందన్నారు. గ్రామ గ్రామం తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ముగింపు రోజున తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజలతో ఆందోళన చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే కలెక్టరేట్ ముందు ఆమరణ దీక్ష చేస్తామని, మేక అశోక్ రెడ్డి, జెల్లెల పెంటయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య, పాదయాత్ర బృందం సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, గన్నెబోయిన విజయభాస్కర్, గొరిగే సోములు,బొడిగె రజిత, వేముల సైదులు, మేడి గణేష్, కొమ్ము అంజమ్మ శానగొండ రామచంద్రం,మండల కమిటీ సభ్యులు నాగటి ఉపేందర్,గాదె నరేందర్,బావండ్లపల్లి బాలరాజు, రషీద్, నీల ఐలయ్య, పులి బిక్షం,కొమ్ము అంజయ్య,మెట్టు శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

**మేళ్లచెర్వు :** సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో గురువారం మండల పరిధిలోని ఎర్రగట్టు తండాలో సిపిఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు ఇంటింటి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు మంచినీటి సౌకర్యాన్ని తీర్చాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి టి.స్వామి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్, శివ ,సక్కు బాయి,లఖ్య,నాగ,రవి పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవిత పుట్టినరోజు వేడుకలు

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో జాగృతి మహిళా సంఘం జాతీయ అధ్యక్షురాలు మాజీ పార్లమెంట్ సభ్యురాలు కల్వకుంట్ల కవిత పుట్టినరోజు వేడుకలను మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ అంగోతు నరేష్, మాజీ సర్పంచ్ విరోజీ, మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్, బొజ్జ సాయికిరణ్, కొండగడుపుల వెంకటేష్, గోపగాని వెంకన్న, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** కోదాడ మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం, కోదాడ పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ మేదర లలిత, కందుల చంద్రశేఖర్, మామిడి రామారావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ సంపెట ఉపేందర్, పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు పిట్టల భాగ్యమ్మ, సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్ బాబు, దొంగరి శ్రీనివాస్, షేక్ అబ్బుబకర్, జమ్ముల ప్రసాద్, చీమ శ్రీనివాసరావు, బచ్చలకూరి నాగరాజు, చలిగంటి వెంకట్, గొర్రె రాజేష్, జానీ ఆర్ట్స్, షేక్ ఖాజా మొయినుద్దీన్, షేక్ యూసఫ్, బొర్ర వంశీ, ఎం.డీ ఆసిఫ్, సిద్దెల రాంబాబు, గంధం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు చింతపల్లి మండల వ్యాప్తంగా వేడుకలు బిఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. మాల్ వెంకటేశ్వరనగర్‌లో బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేశారు. అట్టి కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్. బీల్యానాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పులి రాజ్ గౌడ్, ఏ.నరసింహ, బాదేపల్లి నిరంజన్, పడకంటి రాజు, అంకం శ్రీను, గ్యార పోషయ్య, దుర్గయ్య, జిట్ట జగన్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, కట్కురి నారయ్య, క్రిష్ణ, రామకృష్ణ,రవి, జంగయ్య, జైపాల్ నాయక్, సునీల్, గోవర్దన్, అజీమ్, ఇలియాస్, లాలూ గౌడ్, ఓంకార్, ఇంద్రకంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌రూరల్ :** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని సాయిబాబా దేవాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో కవిత పేరు మీద అర్చన కార్యక్రమం నిర్వహించి,కేక్ కట్ చేసి అన్నదానం చేశారు.ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ తెలంగాణ బతుకమ్మను ప్రపంచ వ్యాప్తంగా తెలియచేయడంతో పాటు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకై కవిత కృషి చేస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో జాగృతి నాయకులు గోవర్ధన్, సుధాకర్,లక్ష్మణ్, నరసింహారావు,రాజేష్, నాగశేఖర్, శంకరాచారి, వేణు,నాగార్జున,భిక్షం, నాగరాజు, రవికుమార్, సాయి,వెంకటేష్, శ్రీను,ప్రభాకర్,వీరస్వామి, పన్నీరు,యాకయ్య,నజీర్,రవీందర్ పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన



గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్లో అగ్ని ప్రమాదాల నియంత్రణపై ప్రిన్సిపల్ ప్రసన్నకుమారి అగ్నిమాపక శాఖ వారిచే విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారులు రవిబాబు, ప్రశాంత్, నాగేష్‌లు మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఎలా వ్యవహరించాలో విద్యార్థులకు వివరించారు. నిర్లక్ష్యంగా పొగత్రాగడం, విద్యుత్ షార్ట్ సర్క్యూట్, వంట గ్యాస్ లీకేజీల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు తొందర పడకుండా నివారణకు తీసుకోవాల్సిన చర్యలను విద్యార్థులకు వివరించారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు అందుబాటులో ఉన్న పరికరాలను ఎలా ఉపయోగించాలో విద్యార్థులచే స్వయంగా డ్రిల్ చేయించారు. అగ్నిని నియంత్రించడం, తమను కాపాడుకోవడంతో పాటు ఇతరులను రక్షించడంపై మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపల్ ప్రసన్నకుమారి అన్నారు.కార్యక్రమంలో డిఓపి నరసింహారావు, ఉపాధ్యాయులు నాగరాజు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదిగలకు అన్యాయం చేస్తే మూల్యం చెల్లించుకోకతప్పదు

చివ్వెంల, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేస్తే తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోకతప్పదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు ఉద్యోగ ఫలితాలను నిలుపుదల చేయాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు చివ్వెంల ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నిరవధిక దీక్షలు ఐదో రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొంగల సతీష్ మాదిగ




ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన దీక్ష కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేస్తామని చెబుతూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణ జరగకుండా గ్రూప్ 1, 2 ఉద్యోగ ఫలితాలను విడుదల చేస్తూ మాదిగ, మాదిగ ఉపకులాలకు తీరని అన్యాయం చేస్తున్నాడని తెలిపారు. స్వార్థపర వర్గీకరణ వ్యతిరేక శక్తులకు రాష్ట్ర ప్రభుత్వం తలవొగ్గి వర్గీకరణ వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మాదిగల చేతుల్లో తగిన రాజకీయ మూల్యం తప్పదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణ ప్రక్రియను శాస్త్రీయంగా న్యాయబద్ధంగా అన్ని ఉపకులాలకు సామాజిక న్యాయం జరిగే విధంగా వేగవంతం చేయాలని తెలిపారు. అప్పటిదాకా ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టరాదని డిమాండ్ చేశారు. దీక్షలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు విజయ్, యల్లయ్య రాములు, ఈదయ్య, అమ్మయ్య, ఏసు, తేజ, వీరన్న, శ్రీను, నగేష్, నవీన్, వెంకన్న, రామకృష్ణ, శ్రీకాంత్, పుల్లయ్య, శివ, వంశీ, వెంకన్న, చిన్న అమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమకాల్వ నీటిని నిలిపి వేయాలి



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః ఈ నెల 14వ తేదీన హోలీ పండుగ సందర్భంగా సాగర్ ఎడమకాల్వ నీటిని నిలిపి వేయాలని బీజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జువ్వాజి సత్యనారాయణయాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్నెస్పీ కార్యాలయంలో డిఈకి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది హోలీ సంబరాలలో సాగర్ కాల్వలో దిగి ప్రాణాలు పోగొట్టుకున్నారని అన్నారు. హోలీ పండుగ రోజున సాగర్ ఎడమకాల్వ నీటిని నిలిపివేయడం వలన ఎంతో మంది ప్రాణాలు కాపాడవచ్చున్నారు. కావున అధికారులు స్పందించి సత్వరమే చర్యలు తీసుకుని నీటి సరఫరాల నిలిపివేయాలని ఆయన కోరారు.కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కర్ర దామోదర్‌రెడ్డి, మల్లికంటి సైదయ్య, బాబ్లీనాయక్,లింగరాజు,గుండెబోయిన శివ, మల్లయ్య,రమేష్ పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

వేములపల్లి,మేజర్‌న్యూస్ః క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ అన్నారు.గురువారం మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో కాకతీయుల కాలం నుండి ప్రసిద్ధిగాంచిన శ్రీ రామలింగేశ్వర జాతరలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఆలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లతో కలసి కబడ్డీ, ఎడ్ల పందేముల పోటీలను ప్రారంభించారు. కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకుని అప్యాయంగా పలకరించారు. జాతర ఏర్పాట్లు బాగున్నాయన్నారు. శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో తహసీల్దార్‌లు పుష్పలత,సురేష్, సిఐ ప్రసాద్,ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఈవో మృత్యుంజయశాస్త్రి,ధర్మకర్తలు వాకిడి భిక్షం, పెరుమాండ్ల జోజి,ముత్యాల యుగంధర్,లోండ కలమ్మ, ఐఎన్‌టియూసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్యగౌడ్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి,అర్చకులు రెంటాల సతీష్‌శర్మ,మణిశర్మ పాల్గొన్నారు.

సూర్య



# విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు ఇష్టమైన సబ్జెక్ట్ ఎంచుకొని తోటి విద్యార్థులకు బోధించడం జరిగింది.కొంతమంది జిల్లా విద్యాధికారులుగా వారు ఫ్యూచర్లో కావాలనుకున్న పోస్టుని ఎంచుకొని ఆ హోదాలో స్కూల్లోకి వచ్చి విద్యార్థులను అలరించడం జరిగింది. అందులో భాగంగా కుందం వర్షిక తన జీవితంలో పై చదువులు చదివి కలెక్టర్ కావాలనే కోరిక కొందం వర్షికకు ఉన్నందున గురువారం రోజు స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా కలెక్టర్ పోస్టును ఎంచుకొని ఆ హోదాలో స్కూల్ కి రావడం జరిగింది. తోటి విద్యార్థులతో కలెక్టర్ హోదాలో వారి సమస్యలు అడిగి తెలుసుకుని ప్రభుత్వానికి చెప్పి మీకు కావలసిన మౌలిక సదుపాయాలు సమకూరుస్తానని చెప్పడం జరిగింది.నాతోటి విద్యార్థులతో నేను కలెక్టర్ గా ఉండడం నాకు చాలా సంతోషంగా ఉందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన వర్షిక..మల్లాపురం గ్రామంలో విద్యార్థినీ, విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా టీచర్లుగా ఉన్నత అధికారులుగా కావడం పిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గురువారం రోజు మల్లాపురం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది.

**గుర్రంపోడ్ :** గుర్రంపోడ్ మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో గురువారం సెల్ఫ్ గవర్నమెంట్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా, వివిధ వేషధారణలో విధులు నిర్వహించి అందర్నీ ఆకర్షించుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు, వివిధ హోదాలలో అంగరక్షకులు కాన్వాయ్‌తో పాఠశాలకు చేరుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ పాఠశాలలో చిన్నారులు వివిధ హోదాలలో వ్యవహరించారని తెలిపారు. చిన్నతనం నుండి విద్యార్థులకు పాఠ్యాంశాలను బట్టీ పట్టించడం కాకుండా సామాజిక బాధ్యతలను నేర్పించాలని తమ పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ నిర్వహించామని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడమే తమ పాఠశాల ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, సమాజానికి, మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గాలి రవికుమార్, బిజ్జు జోసెఫ్, ఈ.జోసెఫ్, ఆర్ మహదేవ్ శర్మ, ప్రిన్సిపల్ వి.జోసెఫ్,అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** పట్టణ పరిధిలోని గోవిందాపురం గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. పాఠశాలకు సహకారం అందించిన 8,9 వార్డులకు చెందిన మాజీ కౌన్సిలర్లు చిలకబత్తిని సౌజన్య, బొల్లెద్దు ధనమ్మలను పాఠశాల హెచ్ఎం గొట్టె శ్రీనివాస్‌యాదవ్, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఎంఈవో భూక్యా సైదానాయక్, మండల మానిటరింగ్ అధికారి బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు వీరస్వామి,చంద్రశేఖర్ ,సిఆర్‌పి సైదులు,ఎస్ఎంసి చైర్మన్ నాగలక్ష్మీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రూప్2లో ర్యాంకు సాధించిన సాయి కృష్ణారెడ్డిని అభినందించిన కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

స్వరాజ్యం, మోహన్ రెడ్డి, చెల్లెలు సాయి సుప్రియను గురువారం స్థానిక ఎంఈఓ టి.గోపాల్ రెడ్డి ఘనంగా సన్మానించి వారికి అభినందనలు తెలిపారు. సాయి కృష్ణా రెడ్డి చెల్లెలు సాయి సుప్రియ గత డిసెంబర్ లో గ్రూప్ 4 ద్వారా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్‌గా ఉద్యోగం పొందినది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక కావడం, ఈ ప్రాంతానికి పేరు తేవడం పట్ల ఎంఈఓతో పాటు అధ్యాపక బృందం తదితరులు అభినందనలు తెలిపారు.

# పంట వ్యర్థాలను వృథాగా పారేయొద్దు

(మొదటిపేజీ తరువాయి)

సహకారం ఉంటుంది. ఈ విషయంపై అవగాహన కోసం జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా పరిశ్రమల అధికారి కోటేశ్వరరావు తోపాటు, కట్టంగూరు రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య లిమిటెడ్ స్థాపకులు, మాజీ శాసనసభ్యులు నరసింహారెడ్డిలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వ్యవసాయ పంట పొలాల వ్యర్థాల సేకరణ, తదితర వివరాలన్నింటిని సంస్థ ప్రతినిధుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంపై రైతులకు అవగాహన కలిగించినట్లయితే పంట వ్యర్థాలను వృథా చేయకుండా బయోచార్ ద్వారా తిరిగి పంట పొలాలకు వినియోగించుకోవచ్చని, దీనిద్వారా కాలుష్య నివారణతో పాటు, భూమి నాణ్యత పెరిగి ఎక్కువ పంటలు, అధిక దిగుబడి రావడానికి అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున రైతుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. పంట పొలాల వ్యర్థాల ద్వారా వచ్చే బయో చార్, పంట పొలాలపై వినియోగం, తదితర అంశాలను బయోచార్ తయారీకి వినియోగించే యంత్ర పరికరాలు అన్నింటిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, కట్టంగూర్ తహసిల్దార్ మధు, వ్యవసాయ అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# వయోవృద్ధులు, దివ్యాంగులకై ప్రత్యేక ప్రజావాణి

(మొదటిపేజీ తరువాయి)

తీసుకోవాలని కోరుతూ దరఖాస్తులను సమర్పించారు. వయోవృద్ధులైన తల్లిదండ్రులను వారి పోషణ బాగోగులను చూడకుండా కొడుకులు, కూతుళ్లు పట్టించుకోని కేసుల విషయంలో జిల్లా కలెక్టర్ ఆ ఫిర్యాదులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలకు ఆదేశాలు జారీ చేశారు. వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకించి రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ప్రత్యేకంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల వయోవృద్ధుల సంఘం ,అలాగే దివ్యాంగుల సంఘం జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డి.ఆర్.ఓ వై.అశోక్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, డిఆర్డిఏ అధికారులు, తదితరులు ఈ ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఎంఎస్ఎఫ్ నాయకుల అరెస్ట్‌ను ఖండిస్తున్నాం

## ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ

తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ఎమ్మార్పిఎస్ రిలే నిరాహార దీక్షలు 3వ రోజుకు చేరాయి. అనంతరం ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా గ్రూప్1,2,3 ఉద్యోగ నియామకాలను నిలిపివేయాలని ఉస్మానియా యూనివర్సిటీలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన దీక్ష చేస్తున్న స్టూడెంట్ నాయకుల దీక్షను పోలీసులు భగ్నం చేసి అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఎమ్మార్పిఎస్ ఉద్యమాన్ని ప్రభుత్వం పోలీసుల ద్వార అణిచివేయలేరని హెచ్చరించారు. తెలంగాణలోని అన్ని కుల,విద్యార్థి,మేధావుల,ఉద్యోగుల విప్లవ సంఘాలతో కలిసి ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో కందుకూరి శ్రీను మాదిగ,రవి మాదిగ,శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఉపాధ్యాయులను క్రమబద్ధీకరణ చేయాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా 19 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో నమోదైన దివ్యాంగ విద్యార్థులకు విద్యాబోధన అందిస్తూ కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులైన ఐఆర్ఈపీల సర్వీస్‌ను పరిగణలోకి తీసుకుని ఈ నెల 7వ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం క్రమబద్ధీకరణ చేసి పే స్కేల్ అమలు చేయాలని రాష్ట్ర ఐఈఆర్‌పిల పక్షాన జిల్లా అధ్యక్షుడు పెండెం శ్రీనివాస్‌గౌడ్ గురువారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2023 -24 లెక్కల ప్రకారం 81వేల మంది దివ్యాంగ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో నమోదు అయి ఉన్నారని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక ఉపాధ్యాయులైన ఐఈఆర్‌పిలు 790 మంది విద్యాబోధన చేస్తూ కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారన్నారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో దివ్యాంగ విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న రోజువారీ వేతనం పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులను వారి యొక్క సర్వీస్‌ను పరిగణలోకి తీసుకుని వారికి పే స్కేల్ ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించిందని ఆయన తెలిపారు.

# స్పోర్ట్స్ కోటాలో రైల్వే ఉద్యోగం సాధించిన విద్యార్థినికి సన్మానం



మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్‌లో పసుపులేటి కృష్ణవేణి 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించి ఉత్తీర్ణత సాధించి స్పోర్ట్స్ కోటాలో ఇండియన్ రైల్వేస్‌లో ఉద్యోగం సాధించిన సందర్భంగా గురువారం కృష్ణవేణిని పాఠశాల హెచ్ఎం, మండల విద్యాధికారి కె.వెంకటరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.

# బాలికలకు అకౌంట్లో డబ్బులు జమ చేయాలి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : ఇద్దరు ఆడ పిల్లలు కలిగి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వారికి దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన బాలిక సంరక్షణ పథకం కింద 20 సంవత్సరాలు గడుస్తున్న డబ్బులు జమ చేయలేదని, బాలికలకు వెంటనే డబ్బులు జమ చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత,ఎస్సీ జిల్లా అధ్యక్షులు చిత్రం ఉమాలు గురువారం నల్గొండ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణికి వినతిపత్రం అందచేశారు.

# సిపిఎం నాయకుల ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నాం

## – కడెం లింగయ్య

తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : సిపిఎం నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడం శోచనీయం అని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య ఖండించారు. గురువారం మండలంలోని సిపిఎం నాయకులను అరెస్ట్ చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్యగా భావిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,నిరుద్యోగ భృతి, వృద్ధాప్య,వికలాంగుల పెన్షన్లు లాంటి పథకాలను అమలు చేస్తామని ఎన్నికల ముందు ప్రకటించి నేటికి సంవత్సరం గడుస్తున్న ఇప్పటి వరకు అమలు కావడంలేదని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెప్పక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల పార్టీ సభ్యులు కదిరి లింగయ్య,సోమయ్య,శ్రీను,భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలు

చౌటుప్పల్,మేజర్‌న్యూస్: స్థానిక గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో హోలీ పండుగను పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో ముందస్తు హోలీ సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు నృత్యాలతో అలరించారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ బండి వీరఅనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ హోలీ సంబరాలను ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి పండుగ ప్రకృతితో ముడిపడి ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ , డైరెక్టర్ లక్ష్మీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారం కై

# సిపిఎం పోరుబాటను జయప్రదం చేయండి

### మాటూరి బాలరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల వ్యాప్తంగా నెలకొన్న స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం కోసం మార్చి 14వ తేదీ నుండి 28 తేదీ వరకు జరుగు సిపిఎం పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ గత, నేటి పాలకుల మొద్దు నిద్ర వల్ల బునాది గాని కాల్వ పూర్తిచేయక పోవడంతో మండలంలోని అనేక గ్రామాల్లో సాగు తాగునీరు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వరి పంట చేతికందే సమయంలో సుమారు 600 ఎకరాల పంట పొలాలు మండలంలో ఇప్పటికే ఎండిపోయాయని ఈనెల చివరి వరకు లేదా ఏప్రిల్ లో ఇది మరింత ప్రమాదం పెరిగేందుకు అవకాశాలు ఉన్నాయని పాలకులు వెంటనే స్పందించి బునాది గాని కాల్వ ద్వారా సాగు నీటిని అందించి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం అందే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లాను కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధుల పాలన లేక అనేక సమస్యలు తిష్ట వేసి కూర్చొని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని త్రాగునీరు సక్రమంగా అందే పరిస్థితిలో లేదని మురుగు కాలువలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇండ్లు ఇళ్ల స్థలాలు లాంటి వాటితో పాటు అనేక వ్యక్తి గత సమస్యలు పెండింగ్ లోనే ఉన్నాయని వెంటనే వాటన్నిటినీ అందించాలని సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా మార్చి నెల మొత్తం ప్రజా పోరాట కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. మార్చి 14 నుండి 28 వరకు మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలపై గ్రామాల్లో దీక్షలు,నిరసన కార్యక్ర మాలు నిర్వహించి మార్చి 29న తహసిల్దార్ కార్యాలయం ముట్టడి నిర్వహిస్తామని ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి కందడి సత్తిరెడ్డి అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం కూర శ్రీనివాస్, వాకిటి వెంకట్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు మొగిలిపాక గోపాల్, కలుకూరి ముత్యాలు, కర్ణకంటి యాదయ్య, భూమి మాధవి పాల్గొన్నారు.

**రామన్నపేట :** రామన్న పేట మండల సమగ్రాభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కై మండల వ్యాప్తంగా మార్చి 23 నుండి 28 వరకు జరిగే సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాయకులు మేక అశోక్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా రామన్నపేట అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. పాత తాలూకాగా ఉంది వైభవోపేతంగా వెలసిల్లిన రామన్నపేట ఇప్పుడు సమస్యల వలయంలో ఉందన్నారు.రామన్నపేట నియోజకవర్గంను పునరుద్దరించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి శిదిలావస్థకు చేరి కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో సరైన వైద్యం అందడం లేదని.వంద పడకలుగా మార్చి నూతన భవనం నిర్మించాలని.ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్న ఆదని అంబుజా సిమెంట్ పరిశ్రమను రద్దు చేయాలని. మండలంలో చెరువుల,కుంటలు మూసి కాలుష్య నీటికి బదులుగా గోదావరి జలాలతో నింపాలని అన్నారు.అన్ని గ్రామాల లింక్ రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని ప్రధాన డిమాండ్లతో 24గ్రామాలు,6రోజుల పాటు, 132కి.మీ పాద యాత్ర చేయటం జరుగుతుందన్నారు.గ్రామ గ్రామం తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ముగింపు రోజున తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజలతో ఆందోళన చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే కలెక్టరేట్ ముందు ఆమరణ దీక్ష చేస్తామని,మేక అశోక్ రెడ్డి,జెల్లెల పెంటయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య, పాదయాత్ర బృందం సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, గన్నెబోయిన విజయభాస్కర్, గొరిగే సోములు,బొడిగె రజిత, వేముల సైదులు, మేడి గణేష్, కొమ్ము అంజమ్మ శానగొండ రామచంద్రం,మండల కమిటీ సభ్యులు నాగటి ఉపేందర్,గాదె నరేందర్,బావండ్లపల్లి బాలరాజు, రషీద్, నీల ఐలయ్య, పులి బిక్షం,కొమ్ము అంజయ్య,మెట్టు శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్టీల పేరుతో మోసం చేసిన ఇద్దరు వ్యక్తుల రిమాండు

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రంలో గురువారం చిట్టిల వ్యాపారం పేరుతో కొంతమంది ప్రజలను మోసం చేసిన గుర్రంపోడ్ గ్రామానికి చెందిన గంగసాని అంజయ్య తండ్రి మల్లయ్య మరియు కుమారుడు గంగసాని సతీష్ కుమార్ తండ్రి అంజయ్య లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.

### ప్రణయ్ హత్య కేసు నిందితులకు శిక్ష పడే విదంగా వాదించిన

# అడ్వకేట్‌కు సన్మానం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ ప్రణయ్ కులాంతర వివాహం చేసుకు న్నాడనే అక్కసుతో కుల దురహకారంతో ప్రణయ్‌ను హత్య చేసిన నిందితులకు శిక్ష పడే విధంగా కేసు వాదించిన దర్శనం నర్సింహా ను గురువారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల దురహంకా రాలకు కోర్ట్ తీర్పు గొడ్డలి పెట్టని, ఈ తీర్పు చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టి అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మంద నగేష్, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు ఎకరాకు 30,000 పంట నష్టపరిహారం ఇవ్వాలి

### జిల్లా బిజెపి అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : సాగునీరు అందక పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 30,000 వేల రూపాయలు నష్టపరిహారం రైతులు చెల్లించాలని, ప్రభుత్వం ఈ నిర్లక్ష్యం ధోరణి ఆపి రైతులను ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం తలపున నీరు పారుతున్న ఎండిపోయిన వారిచేన్లు గందమల్ల గ్రామం చెక్కలగేడెంలో జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ బీజేపీ రాష్ట నాయకులు పడాల శ్రీనివాస్,కిసాన్ మోర్చా రాష్ట ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, జిల్లా మండల నాయకులతో కలిసి గందమల్ల చెక్కలగూడెం గ్రామంలో ఎండిపోయిన వారిచెల్లను పరిశీలించి రైతులకు ఓదార్చారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ,.. తలపున గంగ పరుతున్న గ్రామంలో వరి పంటలు ఎడిపోవటం ఈ కాంగ్రెస్ చేతగానితనమే అన్నారు. గ్రామంలో రాందాస్ చెరువుని నింపి సస్యశ్యామలం చేసే అవకాశం ఉన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యా నీళ్ల ఐలయ్యా గా చెప్పుకుంటూ ఈప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఇకనైనా రాందాస్ చెరువుకు వచ్చే కాలువను పూర్తి చేసి చేరువుని నింపాలని త్వదర 2500 వందల ఎకరాల నీరు అంది సస్యశ్యామలం అవుతుందని అన్నారు ఎండిపోయిన ప్రతి ఎకరాకు 30,000 రూపాయలను నష్ట నష్టపరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో గందమల్ల గ్రామస్థులతో కలసి ఆలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పక్కిర్ రాజేందర్ రెడ్డి, అచ్చయ్య, రచ్చ శ్రీనివాస్, మండల అధ్యక్షులు శత్రు నాయక్, జిల్లా నాయకులు మేకల శ్రీనివాస్, కొక్కొండ లక్ష్మీనారాయణ,ఆకుల రమేష్, ఆకుల సైదులు,జక్కుల వెంకటేష్, చాలమయ్య, బినారం కనకయ్య,బొల్లా నర్సింహులు, బినారం,నర్సింహులు, బచ్చలి గోపి, ఆకుల భాస్కర్, నవీన్, రాందాస్, మోహన్,నరేందర్,రాము తరితరులు పాల్గొన్నారు.

### శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామీ వార్షిక బ్రహ్మోత్సవముల

# పోస్టర్లు, కరపత్రములను ఆవిష్కరణ

### 18వ తేదీ వరకు ఉత్సవాలు..

### 16వ తేదీ ఆదివారం సాయంత్రం వార్షిక శాంతి కళ్యాణం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : తీదేడు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వార్షిక(జాతర)బ్రహ్మోత్సవమూల పోస్టర్లను, కరపత్రములను తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ధరణిపతి రమణా రావు,పూజారి సురభి కృష్ణామూర్తి, ప్రత్యేక అధికారి శేఖర్ ఆవిష్కరించారు.. తీదేడు గ్రామంలో పోస్టర్లు, కరపత్రములను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో కొరివి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, దాసరి శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి : అశోక్, సోనాగంటి కృష్ణామా చారి, మర్రు రామారావు, ఐతమోని మల్లయ్య, ఉడుత లింగయ్య, వలమోని వెంకటయ్య,మునగాల అశోక చారి,సందే లక్ష్మయ్య, లక్ష్మీపతి, మునగాల రవి, అనంత చారి, అంకం చెన్నయ్య, బొడ్డు గణేష్, పంగ సత్తయ్య,రాములు, సాయిలు, నారయ్య, ఇద్దయ్య, మహేష్, ఈశ్వరయ్య, నర్సింహ గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఉత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమైనట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# డ్రైనేజీ నిర్మాణం వెంటనే చేపట్టాలి

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ఐదు ఆరు వార్డులలో మురికి నీటితో నిండి దుర్వాసన వస్తుండడంతో అధికారులు వెంటనే డ్రైనేజీ నిర్మాణం చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని 5, 6 వార్డులను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించారు.ఈ సందర్భంగా ఆ వార్డులకు సంబంధించిన మురుగునీరు మొత్తం రోడ్డు మీదకు వచ్చి అక్కడ చెరువును సైతం తలపిస్తున్న పరిస్థితి ఉందని, అక్కడ విపరీతమైన దుర్వాసన వచ్చి ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తినే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు .వెంటనే డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టి మురుగునీరు రోడ్డుమీదికి రాకుండా తగు చర్యలు తీసుకొని కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, కార్యవర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, పున్నమోని కృష్ణ, నాయకులు వారాల మల్లారెడ్డి, కృష్ణ, అనసూయ, శ్రీరాములు, కిష్టయ్య, వీర భాను కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చింతలపాటి శంబయ్య మృతి బాధాకరం

కోదాడ, మేజర్‌న్యూస్ : పబ్లిక్ క్లబ్ శాశ్వత సభ్యులు, ప్రభుత్వ విశ్రాంత ఉపాధ్యాయుడు చింతలపాటి శంబయ్య ఆదర్శప్రాయుడని, ఆయన మృతి బాధాకరమని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావులు అన్నారు. గురువారం పబ్లిక్ క్లబ్ ఆవరణలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గాయం పట్టాభి రెడ్డి, బొల్లు రాంబాబుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంతాప సభ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ కార్యవర్గం, పలువురు పట్టణ ప్రముఖులతో కలిసిఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చింతలపాటి శంబయ్య మృతి పబ్లిక్ క్లబ్ తో పాటు, సమాజానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, ఆర్ సీతారామయ్య, పార సీతయ్య, వేనేపల్లి సత్యనారాయణ, చింతలపాటి చంద్రశేఖర్, చింతలపాటి శ్రీనివాసరావు, సుంకర సత్యనారాయణ ఓరుగంటి సత్యనారాయణ, కే హరిబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, సుంకర నాగయ్య పారా వెంకటేశ్వర్లు, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, శంకర్, నాగేశ్వరరావు తోట రంగారావు,తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి క్రీడా క్విజ్ పోటీల్లో

# కోదాడ విద్యార్థుల ప్రతిభ

కోదాడ, మేజర్‌న్యూస్ : భారత కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ, భారతీయ క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్తంగా జాతీయ స్థాయిలో గురువారం ఆన్‌లైన్‌లో జరిగిన ఫిట్ ఇండియా క్విజ్ ఫైనల్ పోటీల లో కోదాడ పట్టణ పరిధిలోని తేజ విద్యాలయం విద్యార్థులు సత్తా చాటారు. దేశవ్యాప్తంగా రాష్ట్ర స్థాయిలో విజేతలైన (32) జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. తేజ విద్యాలయ 10వ తరగతి విద్యార్థులు పల్లా హృతిక్ మరియు కొండ్రు నవీన్ కుమార్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో (4)వ స్థానంలో నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి (4)వ స్థానంలో నిలిచిన తేజ విద్యాలయ కోదాడ విద్యార్థులు 5 లక్షల నగదు బహుమతిని గెలుచుకున్నారు. తమ పాఠశాలకు చెందిన చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి క్విజ్ పోటీల్లో రాణించినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ ఉస్తేల రమాదేవి అభినందించారు.

# మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దు

తిరుమలగిరి మేజర్ న్యూస్:- మండలంలోని రాజానాయక్ తండా గ్రామపంచాయి తిలో కళాకారులు కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈసంధ్భంగాసాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ కలెక్టర్ పౌరసంభాదాల శాఖ ఆదేశాల మేరకు యువత గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు మత్తుకు భానిసలు కావద్దు అనే ఉద్దేశ్యంతో కళాజాత కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత,పాన్ మసాలా గుట్కా,ప్రభుత్వ పథకాల పైన కళాకరుల ద్వార ప్రజలకు అవగాహణ కల్పిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయితి కార్యదర్శి కొణిదల కిరణ్,కళాబృందం సభ్యులు సైదులు,ఉదయ్,నాగరాజు,శంకర్,ఉపేందర్,వేణు పాల్గొన్నారు.

సూర్య

14-03-2025 శుక్రవారం

### అంగరంగ వైభవంగా జరిగిన

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో అష్టలక్ష్మి మండపంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండ ఉండడం.స్వామివారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది.అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని, లడ్డు, వడ, తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. వేదమంత్రోచ్ఛారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు శ్రీవారిని నయనానందకరంగా దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# శ్రీ లింగబసవేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీ లింగబసవేశ్వర స్వామి ఆలయ హుండీని గురు వారం లెక్కించారు. ఆలయ ఈఓ నరేందర్ రెడ్డి, ఆలయ చైర్మన్ సందిగారి బస్వయ్య సమక్షంలో హుండీని లెక్కించగా 7,51,897 రూపాయల ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ఆయల చైర్మన్ సందిగారి బస్వయ్య మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చి న ఆదాయాని ఆలయ అభివృద్ధి ఖర్చు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ కర్తలు అల్వా గోపాల్ రెడ్డి, నడికుడి వెంకటేష్, ఆలేటి బలరాం, వంటల శ్రీశైలం,భాస్కర్,గండు అంజయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అల్వా రామాకృష్ణారెడ్డి,యూత్ నాయకులు తంతరపల్లి ప్రదీప్ గౌడ్,అల్వా కిషోర్ రెడ్డి,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఆయేషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పెన్నులు పంపిణీ



చిలుకూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆయేషా ఫౌండేషన్ తరపున పదవ తరగతి వార్షిక పరీక్షలు రాబోయే తరుణంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల జిహెచ్ఎం సైదయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి జీవితాన్ని సన్మార్గంలో ఉంచుకొని రాబోయే కాలంలో మంచి ఫలితాలను సాధించాలని కోరారు. ఆయేషా ఫౌండేషన్ అధ్యక్షులు ఇమ్రాన్ మాట్లాడుతూ ఫౌండేషన్ తరపు నుండి ఎన్నో సామాజిక సేవలు, ఆపదలో ఉన్న వారు ఎవరైనా సరే బ్లడ్ అవసరం ఉన్న ఫౌండేషన్ను సంప్రదిస్తే తగిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడ్డం కృష్ణారెడ్డి చాంద్ పాషా లింగయ్య నాగరాజు మల్లెపంగు శ్రీనివాస్, ఫౌండేషన్ సభ్యులు గౌస్ బేగం హనీఫ్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పంటలు ఎండిపోయిన రైతులను ఆదుకోవాలి

### - బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్



రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలంలో తీవ్ర వర్షా భావ పరిస్థితులతో భూగర్భ జలాలు అడుగంటిపోయి, బావులు, బోర్లు ఎత్తి పోవడంతో వరి పంట సాగు చేసి ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ కోరారు. గురువారం రాజపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో కరువు విలయ తాండవం చేస్తోందన్నారు. చెరువులు పూర్తిగా ఎండిపోవడంతో బావుల్లో,బోర్లలో నీరు అడుగంటిందన్నారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మండలానికి సాగునీరు అందిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆశతో వరి పంట సాగు చేశారని, తీరా సాగునీరు అందక పంటలు ఎండిపోయాయని, ప్రభుత్వ యంత్రాంగం కదిలి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టపోయిన రైతులను ఆదుకొని ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం అందించాలని, కాళేశ్వరం 15వ ప్యాకేజీ ద్వారా చెరువులు, కుంటలు నింపాలని డిమాండ్ చేశారు.

# కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట కవిత పుట్టినరోజు సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, మాజీ జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి దంపతులు, మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, గోడకండ్ల గ్రామానికి చెందిన మల్లోజు జగన్, గ్యార పోచయ్య, ఓంకార్, జిట్టా జగన్, పులి రాజు గౌడ్, ఫ్లెక్సీ రాఘవేందర్, నిరంజన్ గౌడ్, ఆకుతోట నరసింహ, కురుమేడు మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, వింజమూరు గ్రామానికి చెందిన ప్రసాద్, మోహన్, రాధాకృష్ణ, పలువురు మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామం రైతుల అభివృద్ధి దివిస్ సంస్థ లక్ష్యం

### 5 లక్షలతో కాలువ పూడిక పనులను ప్రారంభించిన దివిస్




వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని సంగేం గ్రామం నుండి గోకారం రామసముద్రం చెరువు కాలువ వరకు దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ వారి సౌజన్యంతో 5 లక్షల రూపాయలతో చేపట్టిన గుర్రపు డెక్క ఆకు తొలగింపు మరియు కాలువ పూడికతీత పనులను గురువారం దివిస్ లిమిటెడ్ లేబరేటరీస్ సమక్షంలో ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ దివీస్ యజమాన్యం చేస్తున్న సేవలను కొనియాడారు అంతేకాకుండా రైతులకు ఉపయోగపడే పనులను చేసి రైతుల ను అభివృద్ధి చేయడంలో దివిస్ కంపెనీ ముందు ఉండడం చాలా సంతోషమని గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న దివిస్ సంస్థకు గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బద్దం సంజీవరెడ్డి సత్యనారాయణ తుర్కపల్లి సురేందర్ సురేష్ నరసింహ దివిస్ ప్రతినిధులు బి గోపి జి వెంకటేశ్వర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోయిన పంట పొలాలను సందర్శించిన బీజేపి నాయకులు

### ఉట్కూరి అశోక్ గౌడ్, పడమటి జగన్మోహన్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం, మాసాయిపేట, మల్లాపురం పలు గ్రామాలలో గురువారం రోజు భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి వీరి ఆధ్వర్యంలో నీళ్లు లేక ఎండిపోయిన పంట పొలాలను సందర్శించడం జరిగింది. ఇక్కడ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చెరువులు నింపుతానని చెప్పడంతో రైతులు పొలాలు నాటు వేశారు. తీరానాటు వేశాక చెరువులు నింపకపోవడం వల్ల పొలాలు మొత్తం ఎండిపోయాయి. పశువులకు కూడా నీళ్లు లేక, గడ్డి లేక నాలుగు నెలల నుండి పాల బిల్లులు కూడా రాక రైతులు పశువులను కూడా అమ్ముకునే పరిస్థితి వచ్చింది. అందుకే పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎకరానికి 40.000 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి, గంధమల్ల మహేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గుండా నర్సింలు, షారాజీ లక్ష్మయ్య, నేరెళ్ల సంతోష్, కోలవిక్రమ్, శేఖర్, గోపగాని ప్రసాద్, దేవా బాలయ్య, సుబ్బూర్ వీరస్వామి, శ్రీశైలం, ఉపేందర్, బుచ్చిబాబు, వాల్మీకి, అజయ్, సురేష్, దేవ, శ్యామ్, మహేందర్ పాల్గొన్నారు.